RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com

**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)
ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 16 పేజీలు - 5 వెల - 02/- మంగళవారం 10 డిసెంబర్ 2024



- తల్లికి కిరీటం ఉంటుందని ఎక్కడా చూడలేదు
- సమ్మక్క-సారలమ్మ, చాకలి ఐలమ్మల స్ఫూర్తి
- అందరితో చర్చించి.. తల్లి విగ్రహానికి రూపకల్పన
- రాజకీయాలు మాని విగ్రహావిష్కరణలో పాల్గొనాలి
- ఇకనుంచి డిసెంబర్ 9ననే తెలంగాణ ఆవిర్భావం
- తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ 9న జరిగింది
- తెలంగాణ అంటే ఒక్క కుటుంబ వ్యవహారం కాదు
- తెలంగాణ కోసం ఎందరో పోరాటాలు..మరెందరో ఆత్మబలిదానాలు
- అసెంబ్లీలో కీలక ప్రకటన చేసిన సిఎం రేవంత్ రెడ్డి

# సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపం, తెలంగాణ తల్లి

**అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్9:** డిసెంబర్ 9 తెలంగాణకు పర్వదినం అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 2009లో అదే రోజు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ప్రకటన వచ్చిందని గుర్తు చేశారు. శాసనసభ సమావేశాల ప్రారంభంలో ఆయన సభలో తెలంగాణ ఏర్పాటు, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై మాట్లాడారు. ఇక్కడి ప్రజల ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చారన్నారు. సోనియా లేకుంటే తెలంగాణ ఏర్పాటు అయ్యేదా అని అన్నారు. రాష్ట్ర ప్రజలు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేశారని చెప్పారు. 'నా తెలంగాణ.. కోటి రతనాల వీణ' అన్న దాశరథి మాటలు నిత్యసత్యమని పేర్కొన్నారు అందుకే ఇకముందు డిసెంబర్ 9న తెలంగాణ ఉత్సవాలు నిర్వహిస్తామని ప్రకటించారు. ప్రతి ఏడాది డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహిస్తాం' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. ఉదయం 10:30 గంటలకు శాసనసభ, శాసన మండలి ఉభయ సభలు ప్రారంభమయ్యాయి. తొలి రోజు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. తెలంగాణ తల్లిపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను గట్టిగా తిప్పి కొట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. 'తెలంగాణ తల్లి వేరు, దేవత వేరు. ఏ తల్లికి కిరీటం ఉండదు. దేవతలకు మాత్రమే కిరీటం ఉంటుంది..ప్రభుత్వం ఆవిష్కరిస్తున్నది తెలంగాణ తల్లి విగ్రహాన్ని. తెలంగాణ గ్రామ దేవత పోచమ్మకు కిరీటం ఉంటుందా. ఈ విషయాన్ని జనాలకు వివరించాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి

వివరాలు 2లో



## మళ్లీ రాజ్యసభకు ఆర్.కృష్ణయ్య

- రాజ్యసభకు నామినేటెడ్ చేసిన బీజేపీ పార్టీ

**అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్9:** బీసీ ఉద్యమ నాయకుడు ఆర్ కృష్ణయ్యకు మళ్లీ రాజ్యసభ పదవి వరించింది. భారతీయ జనతా పార్టీ ఆర్ కృష్ణయ్యను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి రాజ్యసభకు నామినేట్ చేసింది. ఈ క్రమంలో ఆర్ కృష్ణయ్య మంగళవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. మళ్లీ రాజ్యసభ పదవి వరించడంతో ఆర్ కృష్ణయ్యకు బీసీ సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. వైసీపీ నుంచి రాజ్యసభకు ఎన్నికైన కృష్ణయ్య తన పదవీకాలం మరో నాలుగేండ్లపాటు ఉండగానే తన పదవికి ఈ ఏడాది సెప్టెంబర్ నెలలో రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఇక 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్బీ నగర్ నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున పోటీ చేసి గెలుపొందారు. అనేక బీసీ ఉద్యమాలకు నాయకత్వం వహించారు. బీసీల రిజర్వేషన్లు, వారి అభివృద్ధి కోసం అనేక పోరాటాలు నిర్వహించారు.

# దొంగలతో రేవంత్ దోస్తీ

- అసెంబ్లీకి వెళ్తే అడుకోవల్సిన అవసరం ఏమిటి
- రాహుల్ గాంధీ అదానీని వ్యతిరేకిస్తే
- ప్రాణాలకు తెగించి రాష్ట్రం సాధించిన మహొన్నతుడు కేసీఆర్
- రేవంత్ సపోర్టు చేస్తాడా..?
- అసెంబ్లీలో రేవంత్ అక్రమాలను ఎండగడతాం : మాజీ మంత్రి కేటీఆర్



**అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్9:** దొంగలతో సీఎం రేవంత్‌రెడ్డి దోస్తీ చేస్తున్నాడని, అదానీ, రేవంత్ రెడ్డి ఒక్కటై తెలంగాణ ప్రజాలతో ఆడుతున్న నాటకాన్ని బయటపెడుతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అదానీ పట్ల కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నదని విమర్శించారు. అదానీ, రేవంత్ దోస్తానాను శాసనసభ వేదికగా ఎండగడతామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చేసిన దుర్మార్గపు ఆలోచనను ప్రజలకు వివరిస్తామన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా గన్‌పార్క్ వద్ద తెలంగాణ అమరవీరులకు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నివాళులు అర్పించారు. అమరులకు జోహార్.. వీరులకు జోహార్ అంటూ పాటపాడారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. "రాష్ట్ర సాధనలో భాగంగా పదవీ త్యాగంతో బీఆర్ఎస్ పార్టీ ప్రారంభమైందన్నారు.

వివరాలు 2లో

## ఆర్బీఐ కొత్త గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా

- నేటితో ముగియనున్న శక్తికాంత దాస్ పదవీకాలం



**అక్షర వేదం/న్యూఢిల్లీ,డిసెంబర్9:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నూతన గవర్నర్ గా సంజయ్ మల్హోత్రా నియమితులయ్యారు. ఇప్పటివరకు ఆర్బీఐ గవర్నర్ గా బాధ్యతలు నిర్వర్తించిన శక్తికాంత దాస్ స్థానాన్ని సంజయ్ మల్హోత్రా భర్తీ చేయనున్నారు. శక్తికాంత దాస్ ఆర్బీఐ గవర్నర్‌గా 2018

వివరాలు 2లో




## రెండో జాబితాను విడుదల చేసిన ఆప్‌పార్టీ

**అక్షర వేదం/న్యూఢిల్లీ,డిసెంబర్9:** వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ దూకుడుగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే 11 మందితో తొలి జాబితాను రిలీజ్ చేసిన అధికార ఆప్.. తాజాగా 20 మంది అభ్యర్థులతో రెండో జాబితాను కూడా విడుదల చేసింది. ఇక ఈ లిస్ట్‌లో మాజీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా పేరు ఉంది. ఆయన ఈసారి పట్పర్‌గంజ్ అసెంబ్లీ స్థానం నుంచి కాకుండా.. జంగ్‌పురా నుంచి బరిలోకి దిగనున్నారు. ఇక ఇటీవలే ఆప్‌లో చేరిన ఉపాధ్యాయుడు అవధ్ ఓజాకు పట్పర్‌గంజ్ స్థానాన్ని కేటాయించారు. ఢిల్లీ అసెంబ్లీలో మొత్తం 70 స్థానాలు ఉన్నాయి. 2020లో జరిగిన ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ 70 స్థానాల్లో 62 స్థానాలను గెలుచుకున్న విషయం తెలిసిందే.

# భారత అంతర్గత వ్యవహారాల్లో విదేశీ సంస్థల ప్రమేయం

- కశ్మీర్‌ను ప్రవ్యతిరేఖ ఫౌండేషన్‌తో కాంగ్రెస్‌కు సంబంధాలు
- జార్జ్ సోరోస్‌తో సోనియా గాంధీకి సంబంధాలు
- కాంగ్రెస్ పార్టీపై తీవ్ర ఆరోపణలు చేసిన బీజేపీ

**అక్షర వేదం/న్యూఢిల్లీ,డిసెంబర్9:** సోనియా గాంధీలపై కేంద్రంలోని అధికార బీజేపీ సంచలన ఆరోప ణలు చేసింది. అమెరికాకు చెందిన జార్జ్ సోరోస్ ఫౌండేషన్ ఆర్థిక సాయం అందిస్తున్న గ్రూపుతో సంబంధాలు ఉన్నాయని ఆరోపణాస్త్రాలు సంధించింది. భారత్ నుంచి కశ్మీర్‌ను వేరు చేయాలనే ఆలోచనలకు ఆ సంస్థ మద్దతిస్తోందని, సోరోస్ ఫౌండేషన్‌తో కాంగ్రెస్ సంబంధాలు పెట్టుకోవడం భారతదేశ అంతర్గత వ్యవహారాల్లో విదేశీ సంస్థల ప్రభావాన్ని చూపుతోందని బీజేపీ అభివర్ణించింది. దేశాన్ని అస్థిర పరచాలనుకునే సంస్థలకు కాంగ్రెస్ మద్దతిస్తోందని వ్యాఖ్యానించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా బీజేపీ ఆదివారం వరుసగా పోస్టులు పెట్టింది.ఎఫ్‌డీఎల్-ఏపీ ఫౌండేషన్‌కు (ఫోరమ్ ఆఫ్ డెమోక్రటిక్ లీడర్స్ ఇన్ ఆసియా పసిఫిక్) కో-ప్రెసిడెంట్‌గా ఉన్న సోనియా గాంధీ.. జార్జ్ సోరోస్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం పొందే సంస్థతో సంబంధాలు పెట్టుకున్నారని బీజేపీ ఆరోపించింది. కశ్మీర్‌ను ప్రత్యేకంగా



పరిగణిస్తున్నట్టు ఎఫ్‌డీఎల్-ఏపీ ఫౌండేషన్ ఇదివరకే స్పష్టమైన అభిప్రాయాన్ని తెలిపిందని పేర్కొంది. రాజీవ్ గాంధీ ఫౌండేషన్‌కు సోనియా గాంధీ అధ్యక్షురాలిగా కొనసాగుతుండడంతో జార్జ్ సోరోస్ ఫౌండేషన్‌తో భాగస్వామ్యానికి దారితీసిందని బీజేపీ పేర్కొంది. భారతదేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేయడానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చేందుకు దేశంలో విపక్ష పార్టీతో సోరోస్ ఫౌండేషన్, మీడియా పోర్టల్ ఓసీసీఆర్ఫ్ జతకట్టాయని ఎంపీ నిషికాంత్ దూబే అన్నారు.లోక్‌సభలో ప్రతిపక్ష నేత

వివరాలు 2లో

## సోనియాగాంధీ లేకుంటే తెలంగాణ రాకపోతుండే...

- తెలంగాణ తల్లి ఒక వ్యక్తికి.. ఒక కుటుంబానికి పరిమితం కాదు - మంత్రి పొన్నం ప్రభాకర్



2లో

## విగ్రహంపై కావాలనే కొందరు రాజకీయం

- పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్



2లో

## మూడ్రోజుల పాటు జైపూర్, ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

**అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్9:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడు రోజుల పాటు జైపూర్, ఢిల్లీలో పర్యటించనున్నారు. 11 నుంచి 13 వరకు మూడు రోజుల పాటు రేవంత్ రెడ్డి ఇతర రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. మొదట వ్యక్తిగత పనుల నిమిత్తం రాజస్థాన్‌లోని జైపూర్ వెళ్ళనున్నారు. ఆ తర్వాత రెండు రోజులు ఢిల్లీలో పర్యటిస్తారు. ఢిల్లీలో తెలంగాణకు సంబంధించిన అంశాలపై వివిధ శాఖల మంత్రులు, అధికారులతో చర్చిస్తారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానంతోనూ ఆయన సమావేశమవుతారు. కేబినెట్ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీ తదితర అంశాలపై ఢిల్లీ పెద్దలతో చర్చించనున్నారు. అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 16వ తేదీ వరకు వాయిదా పడ్డాయి. పీసీసీ అధ్యక్షుడు, ఇతర ముఖ్యనేతలు కూడా ముఖ్యమంత్రితో ఢిల్లీకి వెళ్లే అవకాశముంది.

## ఆర్బీఐ కొత్త గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా

(మొదటి పేజీ తరువాయి)

12న బాధ్యతలు చేపట్టారు. ఆయన మూడేళ్ల పదవీకాలం పూర్తయినప్పటికీ, మరికొన్నాళ్ల పాటు పదవీకాలం పొడిగించారు. పొడిగించిన పదవీకాలం రేపు డిసెంబరు 10తో ముగియనుంది. శక్తికాంత దాస్ స్థానంలో ఆర్బీఐ పగ్గాలు అందుకోబోతున్న సంజయ్ మల్హోత్రా పదవీకాలం బుధవారం ప్రారంభం కానుంది. ఆయన ఈ పదవిలో మూడేళ్ల పాటు కొనసాగుతారు. కేంద్ర క్యాబినెట్ నియామకాల కమిటీ ఈ మేరకు ఆమోద ముద్ర వేసింది. సంజయ్ మల్హోత్రా రిజర్వ్ బ్యాంకుకు 26వ గవర్నర్‌గా సేవలు అందించనున్నారు. సంజయ్ మల్హోత్రా ప్రస్తుతం కేంద్ర ఆర్థిక శాఖలో రెవెన్యూ కార్యదర్శిగా ఉన్నారు. ఆయన 1990 బ్యాచ్ రాజస్థాన్ క్యాడర్ ఐఏఎస్ అధికారి. ఆయన ఐఐటీ కాన్పూర్ నుంచి కంప్యూటర్ సైన్స్ లో ఇంజినీరింగ్ పట్టా పుచ్చుకున్నారు. అమెరికాలోని ప్రఖ్యాత ప్రిన్స్ టన్ యూనివర్సిటీ నుంచి పబ్లిక్ పాలసీ సబ్జెక్టులో మాస్టర్స్ డిగ్రీ అందుకున్నారు. సివిల్స్ రాసి ఐఏఎస్ అయిన సంజయ్ మల్హోత్రా... తన 33 ఏళ్ల కెరీర్ లో విద్యుత్, ఆర్థిక, పన్నులు, సమాచార సాంకేతికత, గనుల శాఖలో విధులు నిర్వరించారు.

## తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 16 వరకు వాయిదా

**అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్9:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 16వ తేదీకి వాయిదా పడ్డాయి. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. సభ ప్రారంభం కాగానే సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై ప్రకటన చేశారు. ఈరోజు సాయంత్రం సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి సభలో వెల్లడించారు. ఈ విగ్రహావిష్కరణకు అందరూ రావాలంటూ సభాముఖంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మంత్రులు, సభ్యులు తమ తమ అభిప్రాయాలను తెలిపారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీ ఎదుట నిరసనకు దిగారు. రంగంలోకి దిగిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాక సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహం నమూనా అంశంపై వివరణ ఇచ్చారు. విగ్రహం నమూనా మార్పుపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య వాగ్వాదం జరిగింది. పలువురు సభ్యులు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆ తర్వాత ప్రతి సంవత్సరం డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అధికారికంగా జరుపుకోవాలని సభలో నిర్ణయించారు. అనంతరం సభను 16వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.

## భారత అంతర్గత వ్యవహారాల్లో విదేశీ సంస్థల ప్రమేయం

(మొదటి పేజీ తరువాయి)

రాహుల్ గాంధీని తాను 10 ప్రశ్నలు అడుగుతానని నిషికాంత్ దూబే చెప్పారు. జార్జ్ సోరోస్ తనకు పాత స్నేహితుడని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ బహిరంగంగా అంగీకరించారని, గమనించాల్సిన విషయమని వ్యాఖ్యానించారు.

## ఆశా కార్యకర్తల ఆందోళనలో పోలీసుల అత్యుత్సాహం

**అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్9:** కోఠి డీఎం ఈ కార్యాలయం వద్ద పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఆందోళన చేస్తున్న ఆశా వర్కర్లపై పోలీసులు చేయి చేసుకున్నారు. ఎగిరెగిరి ఓ ఆశా వర్కర్‌ను మహిళా పోలీసులు కొట్టారు. బాధిత ఆశా వర్కర్ ఆ దెబ్బలకు తాళలేక తల్లడిల్లిపోయింది. ఆమెను పోలీసులు అసభ్యకర పదజాలంతో దూషించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీ ప్రకారం రూ.18000 ఫిక్స్‌డ్ జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కోఠి డీఎంఈ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో పోలీసులు వారిని అరెస్టు చేసేందుకు యత్నించారు. దీంతో ఆశా వర్కర్లకు పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసు జులుం నశించాలంటూ పెద్ద ఎత్తున ఆశావర్కర్లు నినాదాలు చేశారు. ఇక ఆశావర్కర్లకు మద్దతు నిలిచిన బీఆర్ఎస్ కార్యకర్తలను కూడా పోలీసులు అరెస్టు చేశారు.

## సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపం, తెలంగాణ తల్లి

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు.అసెంబ్లీలో తెలంగాణ తల్లిపై చర్చకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదన చేశారు. తెలంగాణ తల్లి విగ్రహంపై అసెంబ్లీ వేదికగా సీఎం ప్రకటన చేశారు.'సంస్కృతికి ప్రతిరూపమే తెలంగాణ తల్లి. 4కోట్ల ప్రజలను ఏకం చేసి నడిపించిన తల్లి తెలంగాణ తల్లి. అలాంటి తల్లి రూపాలు ఇప్పటికే జన బాహుళ్యంలో ఉన్నాయి. వాటికి ఇప్పటికీ అధికారికంగా గుర్తింపు లేదు. మన సంప్రదాయాలు, సంస్కృతి ఉట్టి పడేలా తెలంగాణ తల్లిని రూపొందించాం. చరిత్రకు దర్పంగా పీఠాన్ని రూపొందించాం. తెలంగాణ తల్లిని ఈ రోజు సచివాలయంలో ఆవిష్కరిస్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.భూ ప్రపంచంలో ఏ జాతికైనా గుర్తింపు.. ఆ జాతి అస్తిత్వమే అని చెప్పారు. అస్తిత్వానికి మూలం సంస్కృతి.. సంస్కృతికి ప్రతిరూపమే తల్లి అని వివరించారు. 'స్వరాష్ట్ర పోరాట ప్రస్థానంలో సకల జనులను ఐక్యం చేసింది తెలంగాణ తల్లి అని,. తెలంగాణ జాతి భావనకు జీవం పోసింది. నిరంతరం చైతన్యపరిచి లక్ష్యసాధన వైపు నడిపిందని గుర్తు చేశారు. తెలంగాణ తల్లి స్వరూపానికి అధికారిక గుర్తింపు లేదు. ప్రజాపోరాటాలకు ఊపిరి పోసుకున్న మాతృమూర్తిని గౌరవించుకునేందుకు నిర్ణయించాం.సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ తల్లి అంటే భావన మాత్రమే కాదు.. 4 కోట్ల బిడ్డల భావోద్వేగం. ప్రజల మనోఫలకాల్లో నిలిచిన రూపాన్ని సచివాలయ ప్రాంగణంలో ఆవిష్కరించుకుంటున్నాం. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకుని విగ్రహానికి రూపకల్పన చేశాం అని తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై ప్రకటన చేశారు. తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పనలో సంప్రదాయం, సంస్కృతు లను పరిగణనలోకి తీసుకున్నాం. ప్రశాంత వదనంతో సంప్రదాయ కట్టుబొట్టుతో తీర్చిదిద్దాం. గుండుపూస లు, హారం, ముక్కుపుడకను పొందుపర్చాం. ఆకుపచ్చ చీర, కడియాలు, మెట్టెలతో పాటు చాకలి ఐలమ్మ, సమ్మక్క-సారక్క పోరాట స్ఫూర్తితో తెలంగాణ తల్లి రూపకల్పన చేశాం. సంప్రదాయ పంటలైన వరి, జొన్న, సజ్జలు, మొక్కజొన్నలు ఆ తల్లి చేతిలో కనిపించేలా ఏర్పాటు చేశాం. చరిత్రకు దర్పణంగా నిలుచున్న విగ్రహాన్ని రూపొందించాం. ఉద్యమాలు, ఆత్మ బలిదానాలకు సంకేతంగా పీఠంలో పిడికళ్లను పొందుపరిచాం' అని రేవంత్‌రెడ్డి వివరించారు. 'తెలంగాణ సమాజం ఆరు దశాబ్దాలు పోరాటం చేసింది. ఓయూ, కేయూ కీలక భూమిక పోషించాయి. సామాజిక బాధ్యతతో విద్యార్థులు ఉద్యమ బాట పట్టారు. శ్రీకాంతాచారి వంటి చాలా మంది విద్యార్థులు అమరులయ్యారు. ఉద్యమాన్ని గౌరవించి డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసింది. అందుకే ప్రతి ఏడాది డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహిస్తాం' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణ ప్రతిరూపమే అధికారికంగా లేదు. అందరితో చర్చించి తెలంగాణ తల్లి రూపంపై నిర్ణయం తీసుకున్నాం. దేవతలా ఉండాలా లేక మన ఇంట్లో తల్లిలా ఉండాలా అనే చర్చ జరిగింది. తల్లి ప్రతిరూపమే పెట్టుకోవాలనే అభిప్రాయం వచ్చింది. అందుకే ఈ రోజు బహుజన తల్లిని ఆవిష్కరిస్తున్నాం. కొందరికి ఇది నచ్చలేదు. ఒక కుటంబం, ఒక వ్యక్తి తెలంగాణ అనే భావన మంచిది కాదు. ఈ ఒక్కరోజు రాజకీయాలు పక్కన పెడదాం. రేపటి నుంచి రాజకీయ అంశాలు ప్రస్తావిద్దాం. సాయంత్రం 6గంటల ప్రాంతంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు బీఆర్ఎస్ అధినేత,. మాజీ సీఎం కేసీఆర్, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, కమ్యూనిస్టు నేతలను ఆహ్వానిస్తున్నాం. అందరూ విగ్రహావిష్కరణకు హాజరు కావాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

## దొంగలతో రేవంత్ దోస్తీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రాణ త్యాగానికి కూడా సిద్ధపడిన తెలంగాణ మహానాయకుడు కేసీఆర్ అని అన్నారు. ఉద్యమ నాయకుడు కేసీఆర్ దీక్షకు దిగి దేశ రాజకీయ వ్యవస్థను మెడలు వంచిన రోజు, తెలంగాణ ప్రజా కదలికలతో ఢిల్లీ పాలకుల గుండెల్లో గుబులు పుట్టినరోజు డిసెంబర్ 9. దీక్ష ఫలవంతమైన డిసెంబర్ 9న దీక్షా విజయ్ దివస్‌గా జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరులకు ఘనంగా నివాళులు అర్పించామని, కాంగ్రెస్ పార్టీ చేసిన దుర్మార్గపు ఆలోచనను ప్రజలకు వివరిస్తామన తెలిపారు. దేశ వ్యాప్తంగా అదానీ మంచివాడు కాదని కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేస్తున్నదని, కానీ రాష్ట్రంలో మాత్రం అదానీతో రేవంత్ రెడ్డి అలయ్ బలయ్ తీసుకుంటున్నాడని ఆరోపించారు. రాహుల్ గాంధీ అదానీపై ఇతర రాష్ట్రాల్లో దుర్మార్గపు ప్రచారం చేస్తుంటే ఇక్కడమాత్రం మంచివాడని అన్నట్లుగా ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. అదానీ, రేవంత్ ఒక్కటై తెలంగాణ ప్రజానీకంతో ఆడుతున్న నాటకాన్ని బయటపెడతామనన్నారు. గురుకుల, లగచర్లలో గిరిజనుల నుంచి బలవంతంగా భూములు లాక్కొంటున్న విధానాన్ని, రైతన్నల సమస్యలు, నెరవేరని గ్యారంటీలు, 420 హామీలను తుంగలో తొక్కిన విధానాన్ని, రాష్ట్రంలో నెలకొన్న ప్రతి సమస్యను అసెంబ్లీలో చర్చకు పట్టుబడతామని తెలిపారు. తెలంగాణ అస్తిత్వంపై జరుగుతున్న దాడిని, ముఖ్యంగా తెలంగాణ తల్లిని మారుస్తానంటున్న రేవంత్ రెడ్డి దుర్మార్గపు ఆలోచనను నిరసిస్తూ తెలంగాణ ప్రజల ఆర్తిని రెండు సభల్లో వినిపిస్తామని కేటీఆర్ పేర్కొన్నారు.

## సోనియాగాంధీ లేకుంటే తెలంగాణ రాకపోతుండే...

**• తెలంగాణ తల్లి ఒక వ్యక్తికి.. ఒక కుటుంబానికి పరిమితం కాదు: మంత్రి పొన్నం ప్రభాకర్**



**అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్9:** సోనియాగాంధీ లేకుంటే తెలంగాణ రాకపోతుండేనని.. మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. డిసెంబర్ 9న తెలంగాణా ఏర్పాటు ప్రకటించిన సందర్భంగా సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. తెలంగాణ చిహ్నం చర్చ జరుగుతుందని.. తెలంగాణకు అధికారిక గేయం లేదు.. తెలంగాణ సెంటిమెంట్‌కి అనుగుణంగా తమ ప్రభుత్వం రాగానే రాష్ట్ర గీతాన్ని అధికారికంగా ఏర్పాటు చేశామని పొన్నం ప్రభాకర్ వివరించారు. 'తెలంగాణ తల్లి విగ్రహం ఎక్కడ అధికారికంగా లేదు. అది ఒక పార్టీకి సంబంధించిన అప్లికెటెడ్ తప్ప.. రాష్ట్ర అధికారిక విగ్రహం కాదు. ఈరోజు అధికారికంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ఆవిష్కరించుకుంటున్నం. తెలంగాణకు స్ఫూర్తిదాయకంగా ఉండాలని తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేసుకుంటున్నాం. ఒక వ్యక్తికి, ఒక కుటుంబానికి పరిమితం కాదు తెలంగాణ తల్లి' అని పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. '10 సంవత్సరాల్లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని అధికారికంగా ఎందుకు ఏర్పాటు చేయలేదు. ప్రతి జిల్లా కేంద్రాల్లో కలెక్టరేట్లలో, పోలీస్ కార్యాలయాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలు ఏర్పాటు చేయాలి. ప్రతి సంవత్సరం డిసెంబర్ 9 తెలంగాణ తల్లి ఆవిర్భావ దినోత్సవం జరుపుకుందాం. తెలంగాణ ఏర్పడడానికి సోనియా గాంధీ కారణం. రాజకీయాలకు అతీతంగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారు' అని మంత్రి వివరించారు. 'తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన వారికి ఈ సభ నుండి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నం. రాజకీయంగా తెలంగాణ అంశాన్ని 10 సంవత్సరాలు చూశాం. ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయలేదు. గత 10 సంవత్సరాలుగా ఉద్యోగులను ఇబ్బందులు పడ్డారు. ఉద్యోగ నాయకులు పదవి విరమణ కాగానే వారికి పదవులు ఇస్తే.. వారు అనుకూలంగా ఉంటారేమో.. కానీ ఉద్యోగులు ఇబ్బందులు పడ్డారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేయడానికి ఒక కమిటీ వేశారు. అందులో ఒక నిర్ణయం తీసుకున్నాం' అని పొన్నం వ్యాఖ్యానించారు. 'లోకాలిటీ సమస్య ఉంది. కేంద్ర ప్రభుత్వంతో చర్చించి సమస్య పరిష్కారం చేస్తం. ఖమ్మం జిల్లాలో వరదలతో చాలా ప్రాంతాలు మునిగి రూ.10 వేల కోట్ల నష్టం జరిగితే.. ముష్టి రూ.400 కోట్లు ఇచ్చారు. రాజకీయాలకు అతీతంగా నిధులు తెచ్చుకునేలా ఉండాలి. ఉద్యమ ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ తల్లి సేవ చేసుకోవాలి. తెలంగాణ తల్లి రూపంలో రాచరికపు పాలన లేకుండా చూశాం. ఒకవైపు అభయ హస్తం.. మరోవైపు పచ్చని పాడి పంటల పచ్చదనం.. ఇది అభివృద్ధికి నిదర్శనం. కిరీటాలు లేకుండా..గ్రామాల్లో కనిపించే గ్రామ వనితలాగా తెలంగాణ తల్లి విగ్రహం ఉంది' అని పొన్నం వివరించారు.'తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉండేలా విగ్రహ ఏర్పాటు ఉంటుంది. అందరి ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఎన్నో హామీలు అమలు చేశాం. 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. 2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేశాం. ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్.. ఇలా ఎన్నో పథకాలు అమలు చేశాం. ఒకటో తారీఖు జీతాలు వస్తున్నాయి' అని మంత్రి వెల్లడించారు.

## స్వలాభం కోసం తెలంగాణ తల్లి రూపురేఖల్ని మార్చడం బాధాకరం

**• రేవంత్ దుశ్చర్యకు తెలంగాణ కన్నీళ్లు**

**• ఉద్యమతల్లిని కాంగ్రెస్ తల్లిగా మార్చారు : ఎమ్మెల్సీ కవిత**

**అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్9:** తెలంగాణ తల్లి రూపురేఖల్ని మార్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించడం దురదృష్టకరమన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ దుశ్చర్యకు తెలంగాణ తల్లి కన్నీళ్లు పెడుతుందని తెలిపారు. ఉద్యమ తల్లిని నేడు కాంగ్రెస్ తల్లిగా మార్చారని విమర్శించారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని రహదారిలో ఏర్పాటు చేసి.. తెలంగాణ తల్లి అని చెబుతున్న విగ్రహాన్ని చెరసాలలో ఏర్పాటు చేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ తల్లిని తాము తిరస్కరిస్తున్నామని వెల్లడించారు. కోట్లాది మంది తెలంగాణ బిడ్డల్లో స్ఫూర్తి నింపిన తెలంగాణ తల్లి రూపురేఖలను మార్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బతుకమ్మతో పువ్వులను పూజించే సంస్కృతి తెలంగాణలో తప్ప ప్రపంచంలో మరెక్కడా లేదని తెలిపారు. తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను దూరం చేశారని మండిపడ్డారు. బతుకమ్మను మాయం చేయడం దురదృష్టకరమని చెప్పారు. బతుకును ఆగం చేశారని, బతుకమ్మను మాయం చేశారని ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లికి నివాళులు అర్పించాలి అనుకుంటే గన్ పార్క్ దగ్గర ముక్కు నెలకు రాయాలన్నారు. ఉద్యమకారులపై తుపాకీ ఎక్కు పెట్టినందుకు తెలంగాణ తల్లికి నివాళులర్పించే హక్కు సీఎం రేవంత్ రెడ్డికి లేదని చెప్పారు.

## విగ్రహంపై కావాలనే కొందరు రాజకీయం


**• పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్**



**అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్9:** తెలంగాణ తల్లి విగ్రహాన్ని కావాలనే కొందరు రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్. తెలంగాణ తల్లి విగ్రహం.. అచ్చం తెలంగాణ ఆడపడుచు, తల్లి మాదిరిగా ఉందన్నారు. నిజమైన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా ఉందన్నారు. దయచేసి దీన్ని రాజకీయం చేయవద్దని సూచన చేశారు. రూపుదిద్దుకున్న తెలంగాణ విగ్రహం శాశ్వతంగా ఉండేలా అవసరమైతే చట్టం తేవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మరోవైపు తెలంగాణకు సోమవారం (డిసెంబర్ 9) ప్రత్యేకమైన రోజుగా వర్ణించారు టీపీసీసీ చీఫ్. ఒకటి పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదినం రోజు, 2009 డిసెంబర్ 9న తెలంగాణ ప్రక్రియ ప్రారంభించిన రోజుగా ఇదేనని గుర్తు చేశారు. తెలంగాణలో ఇవాళ చరిత్రాత్మకమైన రోజుగా వర్ణించారు. రాష్ట్ర ప్రజల తరపున సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాసనమండలి ఆవరణంలో మీడియాతో మాట్లాడారాయన. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహానికి మద్దతు తెలుపుతున్నామని తెలిపారు. వాస్తవాలు ప్రతిబింబించే విధంగా విగ్రహాలు రూపకల్పన చేయడం బాగుందన్నారు. తెలంగాణ ప్రజల జీవన విధానాన్ని ప్రతిబింబించే విధంగా విగ్రహం ఉంది. ముమ్మాటికీ తెలంగాణ సంస్కృతికి దర్పణం పడుతుందన్నారు. బీజేపీ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి శిల్పి, తెలంగాణ ప్రకృతి, సంప్రదాయాలను ప్రతిబింబించారన్నారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ఈ రూపం మార్చకూడదు, అలా చేస్తే ప్రాముఖ్యత కోల్పోతుందన్నారు. టీఎస్ కంటే%౫% టీజీ బాగుందని వెల్లడించారు.మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహంలో హస్తం ఆశీర్వదిస్తుందనే భావించాలన్నారు. సోనియాగాంధీ బర్త్ డే నాడు తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించాలని అప్పట్లో పార్లమెంట్‌లో కోరామని గుర్తు చేశారు.

## తెలంగాణ గ్రూప్-2 హాల్ టికెట్ల విడుదల

**• 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు**




**అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్9:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2024 గ్రూప్-2 హాల్ టిక్కెట్లు విడుదల అయ్యాయి. డిసెంబర్ 9 నుంచి కమిషన్ వెబ్‌సైట్‌లో హాల్ టిక్కెట్లు అందుబాటులో ఉంటాయి. గ్రూప్ -2 పరీక్షకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు తెలంగాన పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెబ్‌సైట్ ద్వారా అడ్మిట్ కార్డును డౌన్ లోడ్ చేసుకోవచ్చు. 2024 డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్ష జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో గుర్తించిన 1368 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్ష జరగనుంది. గ్రూప్-2 సర్వీసెస్ రిక్రూట్మెంట్ పరీక్ష ఉదయం సెషన్లో ఉదయం సెషన్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1, పేపర్-3, సాయంత్రం సెషన్లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2, పేపర్-4 నిర్వహిస్తారు.గ్రూప్ 2 పరీక్షల ఉదయం సెషన్‌లో పరీక్షలు ఉదయం 08:30 గంటల నుంచి, మధ్యాహ్నం సెషన్ కోసం మధ్యాహ్నం 1:30 గంటల నుంచి అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. ఉదయం సెషన్ కు ఉదయం 9:30 గంటలకు, మధ్యాహ్నం సెషన్ కు మధ్యాహ్నం 2:30 గంటలకు పరీక్షా కేంద్రం గేట్లను మూసివేస్తారు మరియు గేట్లు మూసివేసిన తర్వాత పరీక్షా కేంద్రంలోకి అభ్యర్థిని అనుమతించరు. మొదటి సెషన్ పరీక్షకు ఉపయోగించిన డౌన్ లోడ్ చేసిన హాల్ టికెట్ కాపీని మిగిలిన సెషన్లకు ఉపయోగించేలా అభ్యర్థులు చూసుకోవాలి. తుది ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు హాల్ టికెట్ భద్రపరుచుకోవాలి. అవసరమైనప్పుడు వాటిని ఉత్పత్తి చేయాలి. తరువాత డూప్లికేట్ హాల్ టికెట్ జారీ చేయరని కమిషన్ స్పష్టం చేసింది.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**● ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి**



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, ఘట్కేసర్, డిసెంబర్ 09:** ఘట్కేసర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియాగాంధీ 78వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, హాజరయ్యారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి వేముల మహేష్ గౌడ్, ఘట్కేసర్ మున్సిపాలిటీ చైర్మన్ మల్లి పావని జంగయ్య యాదవ్, ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు మామిడ్ల ముత్యాల యాదవ్,ఘట్కేసర్ మండల్ అధ్యక్షులు కర్రె రాజేష్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి,ఘట్కేసర్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హాయంలో 6గ్యారెంటీలు.. 66 అబద్ధాలతో ఏడాది గడిచింది: బిజెపి



**అక్షర వేదం/గోదావరిఖని: డిసెంబర్09:** కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో పేర్కొన్న ఆరు గ్యారెంటీలు 66 అబద్ధాల సమాహారం మాత్రమేనని బిజెపి నాయకులు గుండెబోయిన భూమయ్య పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసత్య ప్రచారాలతో అధికారంలోకి వచ్చిందని ప్రజలను మోసం చేసిన తీరును ప్రజలకు వివరించేందుకు సోమవారం జనగామ మండల బీజేపీ అధ్యక్షులు గుండబోయిన భూమయ్య గోదావరిఖనిలో ప్రత్యేక కరపత్రం విడుదల చేశారు. ఈ కరపత్రంలో కాంగ్రెస్ పార్టీ హామీల్లో ఉన్న వాస్తవానికీ, అమలు చేయడానికి అవసరమైన చర్యలకీ మధ్య ఉన్న వ్యత్యాసాలను స్పష్టంగా వెల్లడించారు. కాంగ్రెస్ హామీలు పూర్తిగా ప్రజలను మోసం చేయడానికే ఉద్దేశించినవని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తోందని, పాలనలో నిర్లక్ష్యం, అవినీతి, వైఫల్యాలతో ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి విశ్వనాథ్, గుమ్మడి నాగరాజు, జితేందర్ రెడ్డి, శివ రెడ్డి, భూవనగిరి మోహన్, రాదండి శ్రీనాథ్, పోలె రాజు, తిరుపతి, మేకల ప్రవీణ్, కొంద్ర సతీష్, పసుపునూటి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# పారాచూట్ అలోవెరా హెయిర్ ఆయిల్ సరళమైన ఎంపిక




**వరంగల్, డిసెంబర్ 09 (అక్షర వేదం) :** పారాచూట్ అడ్వాన్స్డ్ అలోవెరా ఎన్రిచ్డ్ కోకోనట్ హెయిర్ ఆయిల్ అనేది అలోవెరా యొక్క కండిషనింగ్ పవర్, కోకోనట్ బేస్డ్ హెయిర్ ఆయిల్ పోషణను మిళితం చేసి చింపిరిని నియంత్రించడానికి, జుట్టును మృదువుగా చేయడానికి జిడ్డు లేని సరళమైన ఎంపిక అని ఆ సంస్థ ప్రతినిధులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ వివాహ వేడుకల్లో శిరోజాలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా స్టైల్గా చేయడానికి, అది మృదువుగా, సరైన విధంగా నిర్వహించదగినదిగా ఉండటం చాలా అవసరం అన్నారు. అయితే, శీతాకాలం రావడం, రకరకాల కార్య క్రమాల కోసం స్టైలింగ్ సాధనాలను ఉపయోగించడం వలన జుట్టు పొడిబారడం, చిట్లిపోవడానికి దారితీసే అదనపు ఒత్తిడిని ఎదుర్కోవచ్చున్నారు. వేడుకలు దగ్గరపడుతున్న కొద్దీ, జుట్టుకు అదనపు జాగ్రత్తలు తీసు కోవడం చాలా ముఖ్యం అన్నారు. అందుకోసం క్రమం తప్పకుండా చేసే సాధారణ హెయిర్ ఆయిల్ రొటీన్కు మించింది లేదని, దాని కంటే ఏదీ మెరుగ్గా పని చేయదన్నారు. మార్కెట్లో వివిధ రకాల నూనెలు అందుబాటులో ఉన్నందున, జుట్టుకు పని చేసే పదార్థాలతో ఒకదాన్ని ఎంచుకోవడం చాలా ముఖ్యం అన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం రేవంత్ రెడ్డి మూర?త్వానికి నిదర్శనం

**● జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**



**అక్షర వేదం/కోరుట్ల డిసెంబర్9:** జగిత్యాల జిల్లా బీ ఆర్ ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లా డుతూ తెలంగాణ తల్లి విగ్రహం మార్పు పేరుతోతెలంగాణ చరిత్రపై అస్థి త్వంపై దాడి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి తెలం గాణ తల్లి అంటే ఒక దేవ తా మూర్తి కిరీటం లేకుండా దేవత ఉంటుందా బ తుకమ్మ లేదు తెలంగాణ అస్తిత్వం లేదు అసలు తెలంగాణ ఆత్మనేలేదు పిచ్చోడి చేతిలో రాయిలా విలవిలాడుతోంది నా తెలంగాణ తల్లని చెయ్యి గుర్తుతో ఉన్న కొత్త విగ్రహం కాంగ్రెస్ తల్లి అవుతుంది కానీ తెలంగాణ తల్లి ఎప్పటికీ కాదు కాలే దని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఒకటి గుర్తు పెట్టుకోండి కేసీఆర్ మీద ద్వేషంతో అసూయతో తెలంగాణ అస్థిత్వాన్ని దె బ్బతీయాలని చూస్తే నిన్ను చరిత్ర క్ష మించదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో వారితోపాటు జగిత్యాల మాజీ జడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు బీఆర్ఎస్ జగిత్యాల పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్ బీ ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సొంతింటి పథకం అసెంబ్లీలో ప్రకటించాలి: సిఐటియు



**అక్షర వేదం/గోదావరిఖని: డిసెంబర్09:** సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రామగుండం1, ఏరియా బ్రాంచి కమిటీ సమావేశం సోమవారం ఆరెపల్లి రాజమౌళి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజా రెడ్డి హాజరై మాట్లాడుతూ, సింగరేణి కార్మికుల ప్రధాన సమస్యలపై అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం సొంతింటి పథకం అమలు చేస్తామని, అలవెన్స్ లపై ఇన్కంటాక్స్ కార్మికులకు తిరిగి చెల్లిస్తామని, మారుపేర్ల సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సొంతింటి పథకం అమలు కోసం ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. మారుపేర్ల సమస్యతో అనేక మంది కార్మికులు విజిలెన్స్ పెండింగ్ కేసులతో వారి పిల్లలకు ఉద్యోగాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలవెన్స్ లపై ఇన్కమ్ టాక్స్ కోల్ ఇండియాలో కార్మికులకు తిరిగి చెల్లిస్తున్నప్పటికీ సింగరేణిలో ఇవ్వడం లేదని దీంతో కార్మికుల జీతాలలో పెద్ద ఎత్తున రికవరీ జరుగుతుందాన్నారు. వెంటనే సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీలో తీర్మానాలు చేసి పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియుగా డిమాండ్ చేస్తున్నామన్నారు. డిసెంబర్ 31 వరకు ఆందోళన పోరాటాలు ప్రకటించారు. ఈ సందర్భంగా పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి అధ్యక్ష కార్యదర్శులు ఆరేపల్లి రాజమౌళి, మెండే శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు తోట నరహరి రావు, జె గజేంద్ర, పి రాజేశ్వర చారి, ఉపాధ్యక్షులు ఎస్.కె గౌస్, పి శ్రీనివాసరావు, దాసరి సురేష్, నంది నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలో ఉన్నప్పుడు అదమరిచి నేడు విమర్శలేందుకు..?

**● ఘటకేసర్ రైల్వే బ్రిడ్జ్ పనులపై ప్రజలను తప్పు దోవా పట్టించేందుకు ప్రతిపక్షాల కుట్రలు ● త్వరలోనే బ్రిడ్జ్ పనులను పూర్తి చేస్తాం: తోటకూర వజ్రేష్ యాదవ్**



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి, ఘట్కేసర్, డిసెంబర్ 09:** పది సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజ సమస్యలు పట్టించుకోకుండా కాలం గడిపిన మల్లారెడ్డి నేడు అధికారం పోగానే ప్రభుత్వంపై,ముఖ్యమంత్రిపై విమర్శలు చేస్తూ ప్రజలను తప్పు దోవా పట్టించే కుట్రలు చేస్తున్నారని టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. సోమవారం నాడు రైల్వే బ్రిడ్జ్ పనులను మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎం. పావని జంగయ్య యాదవ్, పరిశీలించి సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ నాడు ఎంపీగా,మంత్రిగా పది సంవత్సరాల పాటు అధికారం ఉండి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఏ ఒక్క రోజు కూడా రైల్వే బ్రిడ్జ్ పనులపై చిత్త శుద్ధితో పని చేయాలేదని నేడు రాష్ట్రంలో అధికారం పోగానే ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ అంశంపై ముఖ్యమంత్రి,రోడ్లు భవనాల శాఖ మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రత్యేక దృష్టి సారించి కాంట్రాక్టర్ తో మాట్లాడి పనులు ప్రారంభం అయ్యేలా చూశారని అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో పనులు ఎందుకు కాలేదో సమాధానం చెప్పే లేని మల్లారెడ్డి నేడు విమర్శలు చేస్తే ప్రజలు ఉరుకోరని అన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఎందుకు ఈ సమస్యపై దృష్టి సారించలేదో ప్రజలకు సమాధానం చెప్పాకే దీక్షలకు సంఘీభావం చెప్పాలని మల్కాజిగిరి ఎంపీ ఈటేల రాజేందర్ ను డిమాండ్ చేశారు.ఏప్రిల్ వరకు బ్రిడ్జ్ పనులు పూర్తయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్, ఘట్కేసర్ మున్సిపాలిటీ కౌన్సిలర్,ఘట్కేసర్ మండల్ అధ్యక్షులు కర్రె రాజేష్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి,మాజీ ప్రజా ప్రతినిధులు, ఘట్కేసర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో బంగారు పథకాలు సాధించినా విద్యార్థులను అభినందించిన డి ఎస్పీ

**అక్షర వేదం/కోరుట్ల డిసెంబర్ 9:** ఆదివారం మంచిర్యాల జిల్లా లక్షే ట్టిపెట్ లో జరిగిన 4వ రాష్ట్ర స్థా యి కరాటే ఛాంపియన్ షిప్ 2024 పోటీలలో జె .కె.ఎ. ఇండియా షో టోకాన్ కరాటే అసోసియేషన్ జగి త్యాల జిల్లా వివిధ కరాటే బ్రాంచ్ లు ఇబ్రహీంపట్నం మెట్ పల్లి బం డాలింగాపుర్ కరాటే బ్రాంచ్లలో నుం డి 13 మంది కరాటే విద్యార్థులు పా ల్గొన్నారు వారిలో మొత్తం13 మంది విద్యార్థులు బంగారు పథ కాలు సాధించారు వీరిలో బండా లింగపుర్ కు చెందిన విద్యార్థులు అత్యధిక బంగారు పథకాలు సా ధించి ఓవరాల్ ఛాంపియన్షిప్ కప్ కైవసం చేసుకున్నారు ఈ సంధ ర్భంగా మెట్ పల్లి డి.ఎస్.పి కార్యా లయంలో డి.ఎస్.పి రాములు వి ద్యార్థులకు గెలుపొందిన ప్రశంసా పత్రాలు పథకాలు అందజేసి అభి నందించి సత్కరించారు.అనంత రం జిల్లా కరాటే అసోసియేషన్ అ ధ్వర్యంలో జిల్లా ప్రధాన కరాటే శిక్ష కులు ప్రవీణ్ కుమార్ మాస్టర్ నవీ న్ సురేందర్ లు డి.ఎస్.పి రాము లు ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్ సురేందర్ ఆల్రౌండర్ గంగాధర్ వెం కటేశ్ కరాటే శిక్షకులు వంశీ నాయు డు నవీన్ పవన్ కల్యాణ్ మాస్టర్లు ద్యావతి నారాయణ కరాటే విద్యా ర్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కానిస్టేబుల్గా ఎంపికైన పూర్వ విద్యార్థులకు సన్మానం




**అక్షర వేదం/కోరుట్ల డిసెంబర్ 9:** మెట్ పల్లి జ్ఞానోదయ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో నలుగురు పూర్వ విద్యా ర్థులు కానిస్టేబుల్ గా ఎంపికై విధులు నిర్వహిస్తున్న బి అరుణ్ కుమార్ కథ లాపూర్ వి గణేష్ జగిత్యాల హెడ్ క్వా ర్టర్స్ పి రాజ్ కిరణ్ కోరుట్ల ఎల్ రాహుల్ కోరుట్ల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వ హిస్తున్న కానిస్టేబుల్ గాఎన్నికైనా నలు గురు ని కళాశాల కరస్పాండెంట్ ఇల్లెం దుల శ్రీనివాస్ ఘనంగా సన్మానం చేశా రు .అనంతరం ఆయన మా ట్లాడుతూ మా కాలేజీలో చదివి కానిస్టేబుల్ గా ఎ న్నికైన వీరిని కాలే జ్ తరఫున అభినం దిస్తున్నట్టు అలాగే విధుల్లో మరింత ప దోన్నతులు పొంది ఉన్నతమైన స్థానం పొందాలని ఆకాంక్షిస్తున్నట్టు అన్నా రు.ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ ప్రిన్సిపాల్ సంతోష్ వైస్ ప్రిన్సిపాల్ రాజు అధ్యా పక బృందం పాల్గొన్నారు.


# పచ్చదనాన్ని పెంచుతూ పర్యావరణాన్ని కాపాడుతున్న దంపతులకు సన్మానం



**అక్షర వేదం/కోరుట్ల డిసెంబర్ 9:** ప్రజా పాలన విజయోత్సవంలో భా గంగా మెట్ పల్లి మున్సిపల్ కమి షనర్ శ్రీ టి మోహన్ ఇంట్లో వాడి ప డేసే ప్లాస్టిక్ డబ్బాలను వినియోగి స్తూ మిద్దె సాగు చేస్తూ సేంద్రీయ ఎ రువుతో పచ్చదనాన్ని పెంచుతూ పర్యావరణాన్ని కాపాడుతున్న 18 వ వార్డులో ఉంటున్న చిటికేసి లా స్య రంజిత్ దంపతులకు ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగిం ది కమిషనర్ మాట్లాడుతూ చిటికే సి లాస్య రంజిత్ దంపతులు గత మూడు సంవత్సరాల నుండిఇంట్లో వాడే పడేసే ప్లాస్టిక్ డబ్బాలను విని యోగిస్తూ మిద్దె సాగు చేస్తున్నారు వారు చిన్న చిన్న మొక్కలనుఇంటి ముందు వేలాడదీస్తూ వచ్చి పోయే ప్రజలకు కనువిందుచేయిస్తున్నారు ఇంటి టెర్రస్ పైన పూల మొక్కలు పండ్ల మొక్కలతో పాటు ఇంట్లో అ వసరమైన కూరగాయలను పండి స్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తు న్నారు వారికి ఇతరులు ఆదర్శంగా తీసుకొని తన ఇంట్లో సేంద్రియ ఎ రువుతో మొక్కలను కాయగూరల ను పెంచాలని తెలిపారు చిటికేసి లాస్య రంజిత్ దంపతులకుఘనం గా శాలువాతో సన్మానించడం జరి గిందని తెలిపినారు ఈ కార్యక్రమం లో మేనేజర్ వెంకటలక్ష్మి ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్వి రాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ నిజాం అశోక్ నరేష్ పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మోసిన్

**- సన్మానించిన కరమ్ చంద్ విజయ్ ఆజాద్**



**అక్షర వేదం/కోరుట్ల డిసెంబర్ 9:**ఆన్ లైన్ ఎన్నికల్లో నిర్వహించిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో పట్టణా నికి చెందిన మాజీ ఎమ్మెల్యేలు దివంగత నేతలు కొమిరెడ్డి రాము లు జోతక్కల అనుచరుడు మోసిన్ మైనారిటీ కోటలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా గెలుపొందగా కాంగ్రెస్ సీనియర్ నాయకులుకొమి రెడ్డి కరమ్ చంద్ విజయ్ ఆజాద్ లు ఘనంగా సన్మానించారు.తన విజయానికి సహకరించిన కరమ్ చంద్ విజయ్ ఆజాద్ తో పాటు జి ల్లా కాంగ్రెస్ యువజన విభాగానికి మోసిన్ కృతజ్ఞతలు తెలిపారు యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు.

# ఉద్యమంలా యాదవ సంఘ సభ్యత్వ నమోదు నిర్వహించాలి

● జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్



**అక్షర వేదం/కోరుట్ల డిసెంబర్ 9:** జగిత్యాల జిల్లాలో అన్ని గ్రామాల లో ఉద్యమంలాగా యాదవ సంఘ అడహాక్ కమిటీ సభ్యత్వాలు నిర్వ హించాలని యాదవ సంఘం అడ హాక్ కమిటీ జిల్లా అధ్యక్షుడు గనవే ని మల్లేష్ యాదవ్ జిల్లా ముఖ్య సలహాదారుడు కొలుముల రమణ యాదవ్ అన్నారు. యాదవసంఘం అడహాక్ కమిటీ జిల్లా కార్యవర్గ సమావేశాన్నిజగిత్యాల జిల్లా కేం ద్రంలో నిర్వహించి పలు తీర్మాణా లు చేశారు జగిత్యాల జిల్లాలోని యాదవ సంఘ సభ్యులందరు స భ్యత్వ నమోదు చేసుకునేలా యా దవులని చైతన్య పరచాలని 200 రూపాయల సభ్యత్వ నమోదు ద్వారా జమ అయ్యే డబ్బులను స భ్యుల నిర్ణయం తీసుకునియాదవ సంఘ సంక్షేమం కోసం ఉపయోగి స్తామని అన్నారుయాదవ సంఘం అడహాక్ కమిటీ యొక్క ముఖ్య ఉద్దేశ్యం యాదవ సంఘం జిల్లా అ ధ్యక్షుడిని మండల అధ్యక్షుడిని ఓ టింగ్ విధానం ద్వారఎన్నుకోవాలని అందులో భాగంగా జిల్లాలోని 18 మండలాలలోని అన్ని గ్రామాల యాదవులు 5 మున్సిపాలిటీలోని యాదవ కుల సభ్యులు అందరూ పాల్గొని ప్రతి ఒక్కరు ఓటు వేసేట ట్లు చేసి అలాగే సభ్యత్వం ద్వార ప్రతి ఒక్కరికి పోటీ చేసే అవకాశం రావాలని ఓటింగ్ ద్వార ఎన్నికైన నాయకుడు యాదవులందరికి తె లుస్తాడు కాబట్టి యాదవుల సమ స్యలు జిల్లా కమిటీకి తెలిపి పరి స్కారం చేసుకోవడానికి ఉపయోగ పడుతుందాన్నారులాబీయింగ్ చేసి పదవులు తెచ్చుకున్న వారు యా దవులందరికి తెలియరని వారిని జిల్లాయాదవ సంఘ సభ్యులు న మ్మే ప్రసక్తే లేదని అన్నారు ఏక్క డినుండో లెటర్లు తెచ్చుకుని ఏండ్ల కేండ్లు జిల్లా అధ్యక్షులమని చెప్పు కునే వారు కావాలోఒక యాదవు డిగా మీ ఓటు ద్వార ఎన్నికయ్యే నాయకులు కావాలో దయచేసి జి ల్లా యాదవ సభ్యులుకుల పెద్దలు కుల విద్యావంతులు మేధావులు ఆలోచించాలని కోరారు.దీనిని యాదవులందరు గమనించి ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకోవాలని యాదవుల అభివృద్ధి సంక్షేమం సంఘ బలోపేతం కోసం ముందుకు సాగుదామని కోరారు.ఇట్టి యాదవ సంఘం అడహాక్ కమిటీకి జిల్లా లోని ఏ ఇతర యాదవసంఘాలకు సంబంధం లేదని తెలిపారు.సభ్యత్వాలు తీసుకున్న వా రికి సభ్యత్వ నమోదు రసీదులని జిల్లా అధ్యక్షుడు మల్లేష్ యాదవ్ అందించారు.యాదవ సంఘం అడహాక్ కమిటీ జిల్లా కార్యవర్గ సభ్యులు చిర్రం ప్ర కాష్ యాదవ్ తోట్ల చిన్నయ్య యా దవ్ తిప్పనవేని రవి యాదవ్ బైరి మహేష్ యాదవ్ కొమురెల్లి యాద వ్ అసరి మల్లేష్ యాదవ్ కొక్కెర మల్లేష్ యాదవ్ జక్కుల భూమేష్ యాదవ్ చిర్రం మల్లేష్ యాదవ్ మానుక కన్నయ్య యాదవ్ క్రాంతి యాదవ్ బడే అనిల్ యాదవ్ కడ మహేష్ యాదవ్ చేకుట గంగాధర్ యాదవ్ లక్ష్మి నారాయణ యాదవ్ రాజేందర్ యాదవ్ మల్లేష్ యాద వ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్య కోసం బాలికలు దరఖాస్తు సమర్పించాలి




**అక్షర వేదం/మంథని:** సోమవారం రోజున స్థానిక పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం పెద్దపల్లి వారి ఆధ్వర్యంలో క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపులో జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ విద్యా వలన కలిగే ప్రయోజనాలను గురించి వివరించి చదువుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలియజేసారు. కార్యక్రమానికి హాజరైన వారిలో ఉత్సాహవంతులైన మహిళా విద్యార్థినిల నుండి ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ కొరకై దరఖాస్తులను స్వీకరించడం జరిగింది.ఇంకా ఎవరైనా పేద,మధ్యతరగతి విద్యార్థులు ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల్లో మధ్యలోనే విద్యను మానేసిన వారికి తిరిగి ఉన్నత విద్యను కొనసాగించడం కొరకు ప్రభుత్వం సహాయం అందిస్తుందని తెలుపుతూ చదువుకోవాలని ఆసక్తి కలిగిన విద్యార్థిని లు ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ కొరకై దరఖాస్తు చేసుకోవాలనుకున్న విద్యార్థినిలు దరఖాస్తు తో పాటు గతంలో చదివిన విద్యార్హత సర్టిఫికెట్స్ టి.సి, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు,రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలను తీసుకొని సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం సుమలత,మంథని ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ కుమార్,సాధికారత కేంద్ర ఫైనాన్షియల్ లిటరసీ ఎస్. సంధ్య రాణి,అంగన్వాడీ సూపర్వైజర్ రజిత, ముస్త్యాల అంగన్వాడీ టీచర్ నాగమణి, విద్యార్థినీలు వారి తల్లితండ్రులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# సోనియాగాంధీ జన్మదిన వేడుక

**అక్షర వేదం/మంథని:** సోమవారం రోజున మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంత్రి శ్రీధర్ బాబు అదేశానుసారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తెలంగాణ కలను సాకారం చేసిన తెలంగాణ ప్రధాత సోనియాగాంధీ జన్మదిన వేడుకను కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,ప్రజా ప్రతినిధులు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య...

● సోనియా గాంధీ వల్లనే ప్రత్యేక రాష్ట్రం సాధ్యమైంది..



**అక్షరవేదం/రామగిరి:** సోమవారం రామగిరి మండల కేంద్రములోని స్థానిక శ్రీపాద భవన్ (ఐఎన్టియుసి )ఆఫీసులో ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు,తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా రామగిరి మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. అనంతరం అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చుడానికి ఆత్మ బలిదానాలను ఆపేందుకు ఆంధ్రాలో కాంగ్రెస్ పార్టీకి నష్టం కలుగుతుందని తెలిసి కూడా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత,తెలంగాణ తల్లి సోనియా గాంధీ ప్రధానమంత్రి పదవి చేపట్టేందుకు సోనియా గాంధీ కి అవకాశం వచ్చిన కూడా అవకాశాన్ని తృణప్రాయంగా వదిలిపెట్టిన గొప్ప నాయకురాలు సోనియా గాంధీ వారు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నాము అని అన్నారు.మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న సెంట్రల్ కాలనీ టౌను అధ్యక్షులు కాటన్ సత్యం యూత్ నాయకులు బర్ల శ్రీనివాసు ముత్యాల శ్రీనివాస్ తోట చంద్రయ్య మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.

# సిపిఐ శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం: జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం



**అక్షర వేదం/గోదావరిఖని: డిసెంబర్ 09:** భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతున్న సందర్భంగా డిసెంబర్ 26 నుంచి ఏడాది పాటు శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని, ఉత్సవాలను పార్టీ శ్రేణులు, ప్రజలు విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పిలుపునిచ్చారు. సోమవారం గోదావరిఖని భాస్కరరావు భవన్లో జరిగిన సిపిఐ రామగుండం నగర కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు.పేదవారి పక్షాన అనేక పోరాటాలు నిర్వహించి అనేక త్యాగాలు చేసిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని వంద సంవత్సరాలు నిండిన ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. పేద ప్రజల అభ్యున్నతికి అనేకమంది కమ్యూనిస్టులు ప్రాణత్యాగాలు చేశారని, దున్నే వాడికే భూమి కావాలని నినదించి లక్ష ఎకరాల భూములను పేదలకు పంపిణీ చేసిన ఘనత ఒక సిపిఐ కే దక్కిందన్నారు.12న పెద్దపల్లి జిల్లాలోని సిపిఐ శాఖా కార్యదర్శులకు పెద్దపల్లి జిల్లా కేంద్రం లో రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని అన్నారు. గోదావరిఖని లో 15న జనరల్ బాడి సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2025 పార్టీ సభ్యత్వం డిసెంబర్ 31లోపు పూర్తి చేయాలని కోరారు.సిపిఐ నాయకులు నగర సహాయ కార్యదర్శి తాళ్ళ పెల్లి మల్లయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్, జిల్లా మాజీ కార్యదర్శి గౌతం గోవర్ధన్, నగర కార్యదర్శి కే.కనకరాజ్, కార్యవర్గ సభ్యులు మడి కొండ ఓదేమ్మ, టి.రమేష్ కుమార్, అసాల రమ, శనిగరపు చంద్ర శేఖర్, మార్కాపురి సూర్య, రేనికుంట్ల ప్రీతం, పడాల కనక రాజు, సిరిసిల్ల మల్లేష్ పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేసిన బిఆర్ఎస్ నాయకులు

**అక్షర వేదం/గోదావరిఖని: డిసెంబర్ 09:** తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహా రూపాన్ని మార్చి కాంగ్రెస్ తల్లి విగ్రహ ప్రతిష్ట చేస్తున్న సందర్భంగా నిజమైన తెలంగాణ తల్లికి అవమానం జరిగినందున సోమవారం గోదావరిఖనిలోని తెలంగాణ తల్లి విగ్రహని కి పాలాభిషేకం చేశారు. బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు, ఉద్యమనాయకులు బొడ్డు రవీందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు, పట్టణ అధ్యక్షులు, కార్పొరేటర్ లు నాయకులు పాల్గొని పాలాభిషేకం చేసి పూల మాల వేశారు. బొడ్డు రవీందర్ మాట్లాడుతూ, తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడాన్ని తీవ్రంగా ఖండించారు. 2007లో ఇప్పుడున్నటువంటి తెలంగాణ తల్లి నీ కవులు , కళాకారులు , జయశంకర్ సార్ , కెసిఆర్ ఉద్యమకారులు ఏర్పాటు చేసినటువంటి విగ్రహాన్ని ఇప్పుడు మార్చివేయడం చాలా దుర్మార్గమన్నారు. తెలంగాణ ఉద్యమ ద్రోహి అయిన రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి ని మార్చి వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కల్వచర్ల కృష్ణవేణి, కుమ్మరి శ్రీనివాస్ , గాదం విజయ , నాయకులు తోడేటి శంకర్ గౌడ్ బొడ్డుపల్లి శ్రీనివాస్ , మహేందర్ గౌడ్ , జక్కుల తిరుపతి ,బొబ్బిలి సతీష్ , కిరణ్జీ , బుర్రి వెంకన్న , కోడి రామకృష్ణ , సతీష్ గుడికందుల , అవునూరి వెంకటేష్ , భాను ప్రసాద్ , నరేష్ , సంధ్య రెడ్డి , సమ్మెట స్వప్న , గుర్రం పద్మ , తదితరులు పాల్గొన్నారు.



# సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు




**అక్షరవేదం/రామగిరి:** సోమవారం ఐఎన్టియుసి సింగరేణి కోల్ మైన్స్ కాంటాక్ట్ వర్కర్స్, ఔట్సోర్సింగ్ లేబర్ యూనియన్ ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ కనీస వేతన సలహా మండలి. జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు ఆర్జి 3 ఏరియా ఇంచార్జ్ ఉడత శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో నర్సరీలో మహిళా కాంట్రాక్ట్ వర్కర్స్ మధ్యలో సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. బ్రాంచ్ సెక్రెటరీ మల్లూరి మల్లారెడ్డి, మహిళ కాంటాక్ట్ వర్కర్స్ పాల్గొనడం జరిగింది.

# ఎమ్మెల్యే చిత్రపటానికి ఇండ్ల లబ్ధిదారుల పాలాభిషేకం.!!



**అక్షర వేదం/గోదావరిఖని: డిసెంబర్ 09:** రామగుండం నియోజకవర్గంలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల 634 లబ్ధిదారులు సోమవారం గోదావరిఖనిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. 634 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ లు అలాట్మెంట్ అయిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాన చౌరస్తాలో బాణాసంచాలు పేల్చి, స్వీట్ల పంపిణీ తో సంబరాలు చేశారు. గత 30 ఏళ్లుగా సొంత ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ప్రజా పాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ లు అలాట్మెంట్ చేయడంతో సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలు



**అక్షర వేదం/కోరుట్ల డిసెంబర్ 9:** మెట్ పల్లి పట్టణంలో టీపీసీసీ డెలి గేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆదే శాల మేరకు సోనియా పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించుకు న్నారు. సోనియమ్మ ఇలానే ఆరో గ్యంగా ప్రజాసేవలో ఎల్లవేళలా ఉం డాలని కోరుకున్నారు.మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మెట్ పల్లి ప ట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షు లు ఖుతుబ్ పాషా మెట్ పల్లి మం డల ఫిషర్మాన్ అధ్యక్షులు రాజు కూన రాకేష్ పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు కార్యక్రమం

**అక్షర వేదం/మంథని:** మంథని ప్రెస్ క్లబ్ లో సోమవారం రోజున సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రెండో రోజు ప్రెస్ క్లబ్ కమిటీ,సీనియర్ పాత్రికేయులందరి అధ్యక్షతన టీయూడబ్ల్యూజే,ఐజేయూ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కొనసాగించారు.ఈ కార్యక్రమంలో కొత్త సభ్యత్వాలకు 300/రూలు. పాత సభ్యత్వం రెన్యువల్ కి 250/రూలు గా నిర్ణయించడం జరిగిందని తెలిపారు..



# తెలంగాణ విగ్రహ మార్పుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వినూత్న నిరసన...



**అక్షర వేదం/జూలపల్లి:** పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండల కేంద్రంలో జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులందరూ నల్ల కండువాలు ధరించి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా రఘువీర్ సింగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనను నిరసిస్తూ నల్ల కండువాలు, చేతిలో రాజ్యాంగాన్ని పట్టుకొని నిరసన చేపడుతున్నామన్నారు. రాహుల్ గాంధీ రాజ్యాంగ రక్షణ కోసం పోరాడుతున్నట్లు చెప్పుకుంటుంటే, తెలంగాణలో సిఎం రేవంత్ రెడ్డి రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్నాడనీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన 420 హామీల్లో ఏ ఒక్క హామీ కూడా పూర్తి చేయలేదని అన్నారు. తెలంగాణ అంటే బతుకమ్మ, అనీ అలాంటిది బతుకమ్మ లేకుండా దేవతా మూర్తి స్వరూపంలో తలకు కిరీటం, చెవులకు పోగులు, ముక్కుపుడక తో అచ్చం దేవత లాగా, ఒక అమ్మవారి లాగా, ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని తెలంగాణ ప్రజల మనోభావాలకు సంస్కృతి, సంప్రదాయాలకు వ్యతిరేకంగా ఎలా ఏర్పాటు చేస్తారనీ ప్రశ్నించారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ దినోత్సవాలు కాదు, వంచన దినోత్సవాలు జరుపుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేసే వరకు ఇక నుండి ప్రతి రోజూ నిరసనలు తప్పవని తీవ్రంగా హెచ్చరించారు. ఎన్నికల మేనిఫెస్టో అంటే ఒక బైబిల్ భగవద్గీత కురాన్‌గా భావించి ఓట్లు అడగాలని చెప్పిన ఓ రేవంత్ రెడ్డి ఇప్పుడు ప్రజలకు ఏం సమాధానం చెప్తావని తీవ్రంగా దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో జూలపల్లి మండల నాయకులు వీసారపు వెంకటేశం, తమ్మడవేని మల్లేశం, మేచినేని సంతోష్ రావు, గ్రామశాఖ అధ్యక్షులు పొలగాని సతీష్, కన్నం రమేష్, పూరెల్ల గంగయ్య గౌడ్, చొప్పరి శేఖర్, లక్కాకుల శ్రీనివాస్, నారగోని శంకరయ్య, రేశవేని మల్లేశం, ర్యాకం భాస్కర్, కొత్త శ్రీధర్ నాయకులు తొగరి శ్రీనివాస్, సంకెండ్ల లక్ష్మణ్, మెండ మల్లేశం పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాల్లో జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై సీఎం స్పందించాలి


**• రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి**



**అక్షర వేదం/మంథని, ప్రతినిధి:** సోమవారం నుండి నిర్వహించే శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం గురించి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన వైఖరిని వెల్లడించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి సోమవారం ఒక ప్రత్యేక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారదులుగా నడుస్తున్న జర్నలిస్టుల సమస్యలు అసెంబ్లీలో చర్చించే ప్రధానమైన సమస్యలో ఒకటిగా భావించి అధికారపార్టీ ప్రజా ప్రతినిధులు,ప్రతిపక్ష పార్టీ ప్రజా ప్రతినిధులు చర్చ జరపాలని కోరారు.ఎన్నికల్లో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను మర్చిపోకుండా ప్రతి జర్నలిస్టు కుటుంబానికి పక్కా ఇండ్లు,ఇంటి స్థలాలు ఇవ్వాలని యాదగిరి కోరారు.రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ ప్రెస్ క్లబ్ భవనాలు లేక జర్నలిస్టులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో ఆ ప్రాంతాలను గుర్తించి వెంటనే అన్ని సౌకర్యాలతో కూడిన ప్రెస్ క్లబ్ భవనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలకు కొమ్ము కాసే కొన్ని మీడియా సంస్థల వ్యవహార శైలితోనే ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలపై పట్టి పట్టనట్టుగా సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నాయని వారు ఆరోపించారు.వర్కింగ్ లో ఉన్న ప్రతి జర్నలిస్టుకు వెంటనే అక్రిడేషన్ కార్డులు,హెల్త్ కార్డులు జారీ చేయాలని ఒక యూనియన్ జర్నలిస్టులకు మాత్రమే న్యాయం చేసే విధంగా ప్రెస్ అకాడమీ నిర్ణయాలు తీసుకోకుండా రాష్ట్ర వ్యాప్తంగా వర్కింగ్ లో ఉన్న సుమారు 30 వేల మంది జర్నలిస్టుల కుటుంబాలకు లబ్ధి చేకూరేలా నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం వెంటనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని ఒక ప్రకటనలో వారు తెలియజేశారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కారించాలి: అదనపు కలెక్టర్...

**అక్షర వేదం/పెద్దపల్లి, డిసెంబర్ 09:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులకు తెలిపారు.సోమవారం ప్రజావాణి సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల దరఖాస్తులను స్వీకరించారు. పెద్దపల్లి మండలం తుర్కల మద్దికుంట గ్రామానికి చెందిన బొంత పూజిత సింగరేణి ఓపెన్ క్యాస్ట్ మైనింగ్ క్రింద తమ గ్రామాన్ని తీసుకుందని, తాను తమ అమ్మమ్మ ఊరు తుర్కల మద్దికుంట కు వచ్చి గత ఆరు సంవత్సరాలు గడిపామని, తన పై చదువుల కోసం తనకు ఆదాయ కుల ధ్రువీకరణ, నివాస ధ్రువీకరణ పత్రాలు అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని అన్నారు. సుల్తానాబాద్ మండలం చిన్నబొంకూరు గ్రామానికి చెందిన బి.సతీష్ ఎంపీడీవో కార్యాలయం నందు గల దుకాణ సముదాయం నందు 1 రూమ్ జీవనోపాధి కోసం కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా సుల్తానాబాద్ ఎంపిడిఓ కు రాస్తూ పరిశీలించి అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతర్గాం మండలం బ్రాహ్మణ పల్లి గ్రామానికి చెందిన పి. రాజేశం తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ విచారణ చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జడ్పీ సీఈఓ నరేందర్, కలెక్టరేట్ హెచ్ విభాగం సూపరింటెండెంట్ జగదీశ్వర్ రావు,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం, పార్టీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన కేటీఆర్







**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, డిసెంబర్ 09:** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో గండిమైసమ్మ సమీపంలో నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం మరియు పార్టీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం మరియు పార్టీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన తెలంగాణ వ్యాప్తంగా లక్షల సంఖ్యలో తెలంగాణ తల్లి విగ్రహాలు ఉన్నాయి.తెలంగాణ తల్లి రూపాన్ని మార్చమని ఈ ప్రభుత్వాన్ని ఎవరు అడిగారు? ప్రభుత్వాలు మారినప్పుడు ప్రజల తలరాతలు మారాలి కానీ తల్లులు మారుతారా?ప్రభుత్వాలు మారినప్పుడు భరతమాత గానీ, తెలుగు తల్లి గానీ మారిందా? అధికారంలోకి వచ్చినాక తెలంగాణ ప్రజల బతుకులు నాశనం చేస్తున్నారు, దాంతోపాటు ఇప్పుడు తెలంగాణ బతుకమ్మను కూడా నాశనం చేసారు.అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా, భారీ మెజార్టీతో అధికారంలోకి రావడం ఖాయం అన్నారు.రాజీవ్ గాంధీ విగ్రహాన్ని, కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని పంపించడం ఖాయం అన్న విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తు పెట్టుకోవాలి అన్నారు.ఈరోజు ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించిన మేడ్చల్ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, కుతుబుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్ మరియు పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు.అదేవిధంగారాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ తల్లి విగ్రహ రాజకీయానికి నిరసనగా రేపు భారత రాష్ట్ర సమితి పలు శాంతియుత నిరసన కార్యక్రమాలు చేపడుతుంది అని.తెలంగాణ తల్లి పేరు చెప్పి ఈరోజు కాంగ్రెస్ తల్లి పేరుతో ఈ ప్రభుత్వం చేసిన అపచారానికి నిరసనగా రేపు తెలంగాణలో ఉన్న ప్రతి తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకాలతో పాటు పంచామృత అభిషేకాలు చేయాలి అని. పిలుపునిచ్చారు.తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్క ఉద్యమకారుడు, భారత రాష్ట్ర సమితి కార్యకర్త ప్రతి ఒక్కరు తమ వాట్సాప్ మరియు ఇతర సామాజిక మాధ్యమాల్లో తెలంగాణ తల్లి చిత్రాన్ని ప్రొఫైల్ పిక్చర్‌గా పెట్టుకోవాలి. సూచించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గంజాయి మట్కా (సట్టా) బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలి

**• జిల్లా అడిషనల్ ఎస్పి ప్రభాకర్ రావు**

**• భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం ఆధ్వర్యంలో వినతి**



**అక్షర వేదం/ఆసిఫాబాద్:** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా గంజాయి , మట్కా (సట్టా) బెల్ట్ షాపులు అంతర్గత వ్యబచారం విచ్చలవిడిగా నడుస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి ఈ వ్యవహారంలో యువతను ఆసరా చేసుకొని నడుపుతున్నారాని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థులను యువతను ఆసరా చేస్తూ కొంత మంది వ్యక్తులు విచ్చలవిడిగా గంజాయి, మట్కా (సట్టా) బెల్ట్ షాపులు, నడుపుతూ యువతను మత్తులో ఉంచుతున్నారు , వాటికి బానిసన్న యువత ఆ మత్తులో స్పృహ కోల్పోయి అనేక అరాచకాలకు పాల్పడుతూ తమ ప్రాణాలను కోల్పోతూ వారి, కుటుంబాలు రోడ్డున పడేస్తున్నారు ప్రభుత్వము ఈ స్మగ్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి, వీటికి బానిసైనా యువత తమ ప్రాణాలను కోల్పోతూనే ఆ మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ ఇతరుల ప్రాణాలు సైతం తీసేయడానికి వెనకావడం లేదు, దొంగతనాలకు దోపిడీలకు పూర్తిగా అలవాటు అవుతున్నారు, దీనిపైన కఠిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాన్ని జిల్లా అధికారులది, యువతను రక్షించాలని వీటికి పాల్పడుతున్న స్మగ్లర్లపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని అంతే కాకుండా జిల్లాలో కొన్ని ప్రాంతంలో అంతర్గత వ్యభిచార గృహాలు నడుపుతున్నారు వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం దినకర్ , సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ముంజం ఆనంద్ కుమార్, గేదం టీకానంద్, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు చాపిడి శ్రావణి, దుర్గం నిఖిల్ గొడిసెల కార్తీక్, పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరకు కొనాలి

**• కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన టార్పాలిన్ కవర్లు అందించాలి • ధాన్యం కొనుగోలు, రైతులకు చెల్లింపుల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన కలెక్టర్..**

**అక్షర వేదం/పెద్దపల్లి, డిసెంబర్- 09:** ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలు, రైతులకు చెల్లింపుల పై జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ డి. వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రైతులకు అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసి మద్దతు ధరకు కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర కరాటే పోటీల్లో మంత్రపురి విద్యార్థుల ఖ్యాతి



**అక్షర వేదం/మంథని:** ఆదివారం రోజున హనుమకొండ లోని కాకతీయ యూనివర్సిటీలో అంతరాష్ట్ర కరాటే పోటీలు జరిగినవి. ఈ పోటీల్లో కరాటే శిక్షకులు రాష్ట్రరిఫ్రీ కమిషన్ సభ్యులు కావేటి సమ్మయ్య ఆధ్వర్యంలో మంథని పట్టణం జపాన్ సిటోర్ యు కరాటే విద్యార్థులు కథ కుమితి, సబ్ జూనియర్స్ క్యాండిడేట్ విభాగాల్లో బంగారు వెండి కాంస్య పథకాలు సాధించారు. బంగారు పథకాలు సాధించిన విద్యార్థులు అట్టెం రాఘవ, సుంకరి భరద్వాజ్, పి సూర్య ప్రియ, కావేటి సంజయ్, బండారి మణికంఠ, బెజ్జంకి అక్షయ కీర్తన్. వెండి పతకాలు సాధించిన విద్యార్థిని జడగల మనస్విని కాంస్య పథకాలు సాధించిన వారు పోగుల శివ శాకిత్, మారేడికొండ రిషి,వి.అద్వైతీ పథకాలు సాధించారు. పథకాలు సాధించిన విద్యార్థులను జపాన్ సితోర్ యు కరాటే జాతీయ ఉపాధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు పాలకుర్తి పాపయ్య, రాష్ట్ర కార్య నిర్వహణ అధ్యక్షులు గుంటుపల్లి సమ్మయ్య, మాడ సంపత్,బాబురావు, ఇన్స్ట్రక్టర్స్ నాగలి రాకేష్, జడగల శివాని, మెట్టు హాసిని, కావేటి శివ గణేష్ లు అభినందించారు.

# పోలీస్ కమీషనర్‌ను కలిసిన పరకాల నూతన ఏసీపీ..



**అక్షర వేదం/పరకాల:** వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పరకాల నూతన ఏసీపీ బాధ్యతలు చేపట్టిన సి. సతీష్ బాబు సోమవారం వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూను కమిషనర్ కార్యాలయములో మర్యాదపూర్వకంగా కలుసుకొని పూల మొక్కను అందజేశారు. ప్రజలు పోలీసులపై ఉన్న నమ్మకానికి తగ్గట్టుగానే నీతి నిజాయితీతో ప్రజలకు సేవలందించాలని పోలీస్ కమిషనర్ నూతన ఏసీపీకి సూచించారు.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రైస్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ వివేక్ వెంకటస్వామి...

**అక్షర వేదం/హైదరాబాద్:** హైదరాబాద్‌లోని అంబర్‌పేట్ HMWS గ్రౌండ్‌లో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు లో భాగంగా తెలంగాణ ఎంప్లాయీస్ యూనియన్ అసోసియేషన్ నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చెన్నూర్ ఎమ్మెల్యే డా. గడ్డం వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. వివేక్ వెంకటస్వామి క్రీడలు వ్యక్తిగత ప్రతిభను మెరుగుపరచడమే కాకుండా, టీమ్ వర్క్ మరియు సంఘీభావాన్ని పెంపొందించేందుకు కీలకంగా ఉంటాయనే దృఢ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. టోర్నమెంట్ విజేతలకు బహుమతులను అందజేయడంతో పాటు, క్రీడాకారులను ప్రోత్సహిస్తూ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం ఉత్సాహంగా సాగి, సాంఘిక సేవా కార్యక్రమాల పట్ల పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

